## Press Clippings

# సమన్వయంతో పైపులైను నిర్మాణం

## ▶ ప్రత్యేక అధికారి రాఘవరావు

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో ప్రపంచ బ్యాంకు ఆర్థిక సాయంతో నిర్మించతలపెట్టిన అంతర్గత పైపులైను నిర్మాణాన్ని అన్నిశాఖల సమన్వయంతో పూర్తిచేయాలని పురపాలక సంఘం ప్రత్యేక అధికారి అయిన ఆర్డీవో ఎం.రాఘవరావు పేర్కొన్నారు. స్థానిక పురపాలక సంఘం సమావేశ మందిరంలో గురువారం అంతర్గత పైపులైను నిర్మాణం సమగ్ర సర్వేపై వివిధ శాఖలతో సమన్వయ సమావేశం జరిగింది. కార్యక్రమంలో ముందుగా హైదరాబాద్‌కు చెందిన ఆర్వీ కన్సల్టెన్సీ డిప్యూటీ టీమ్ లీడర్ డాక్టర్ కె.ఎస్.ఎస్.వి.వి.ప్రసాద్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పట్టణంలో సర్వే చేసిన విషయాలను తెలియజేశారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి రాఘవరావు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులకు



సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి రాఘవరావు

నిర్మాణం చేయాలన్నారు. ప్రధానంగా శివారు ప్రాంతాలకు కూడా తాగునీటిని సరఫరా చేసేలా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. ఈ క్రమంలో అన్నిశాఖల అధికారులతోపాటు ప్రజాప్రతినిధులు, ప్రజలను కూడా భాగస్వాములను చేసుకుని ముందుకుపోవాలన్నారు. అప్పుడే సమగ్ర మంచినీటి

చేశారు. ప్రజారోగ్య శాఖ డీఈ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల పాటు పట్టణ దాహార్తిని తీర్చిన గుండ్లకమ్మ నీటిని కూడా ఉపయోగించుకుంటే మంచిదని సూచించారు. భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా మాస్టర్ ప్లాన్‌ను రూపొందించుకోవాలన్నారు. ఆర్‌డ

జీల వల్ల చాలా ప్రాంతాల్లో కలుషిత నీటినే వినియోగించుకోవడం బాధాకరమన్నారు. ప్రధానంగా రోడ్‌లెవెల్‌కు దిగువన ఉన్న గుంతల్లోని కుళాయిల ద్వారా నీరు పట్టుకుంటున్నందున కొన్ని సందర్భాల్లో పైపుల్లోకి మురుగునీరుచేరి ప్రజలు రోగాలపాలవుతున్నారని అన్నారు. విద్యుత్తు శాఖ ఏడీఏ రఘురాం మాట్లాడుతూ అంతర్గత పైప్‌లైన్ నిర్మాణానికి తమశాఖ తరఫున ఎటువంటి ఆటంకాలు లేకుండా సహకరిస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్వీ కన్సల్టెన్సీ సీటీ, జి.ఐ.ఎస్. నిపుణులు రమేష్‌నాయుడు, పర్యావరణ ఇంజినీర్ కె.కె.బాషా, సోషల్ ఎక్స్‌పర్ట్ పి.గోర్డా, మున్సిపల్ కమిషనర్ టి.ఎస్.వి.ఎన్.త్రిలేశ్వరరావు, డీఈ ప్రవీణ్‌కుమార్, ఏఈ సుబాని, తహసీల్దార్ ప్రశాంతి, ఆర్‌అండ్‌బి, టీఎస్

# ప్రతి ఒక్కరికి మంచినీరు అందించడమే లక్ష్యం

సాక్షి, 01.04.2011

మార్కాపురం టౌన్, న్యూస్‌లైన్:

ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘ అభివృద్ధి ప్రాజెక్టు ఆధ్వర్యంలో ప్రపంచ బ్యాంక్ నిధులతో ప్రతి ఒక్కరికి స్వచ్ఛమైన మంచినీరు అందించడమే లక్ష్యమని ఆర్వీ కన్సల్టెన్సీ టీమ్ లీడర్ డాక్టర్ కేవీఎస్‌వీవీ ప్రసాద్ పేర్కొన్నారు. సమగ్ర మంచినీటి సరఫరా అభివృద్ధి పథకంలో భాగంగా పట్టణంలో నిర్మించతలపెట్టిన అంతర్గత పైప్‌లైన్ నిర్మాణాలపై వివిధ శాఖల అధికారులతో గురువారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సమావేశ భవనంలో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణం 22.80 స్క్వేర్ కిలోమీటర్ల పరిధిలో ఉందని, 31 బ్లాకులు ఉండగా ఇప్పటికే 9 బ్లాకుల్లో మంచినీటి పైప్‌లైన్ నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. అభివృద్ధి చెందిన బ్లాకుల్లో పాటు, ప్రస్తుత ఏరియాల్లోని 28 ప్రాంతాలకు కూడా స్వచ్ఛమైన నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రజారోగ్యశాఖ డివిజనల్ ఇంజినీర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచ బ్యాంక్ నిధులు వినియోగించుకుని 24 ఎక్స్7 పద్ధతిలో మున్సిపల్ పరిధిలోని ప్రజలందరికీ నీటిని సరఫరా చేస్తామని చెప్పారు. పట్టణ శివారు ప్రాంతాలైన చెన్నరాయునిపల్లి, వినాయకనగర్, ఫూలుసుబ్బయ్యకాలనీ, రాజ్యలక్ష్మీనగర్, పోలేరమ్మ గుడి ప్రాంతాల ప్రజలకు మంచినీరు అందించాలని సూచించారు. ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ అక్రమ్ బిన్ మాట్లాడుతూ గుండ్లకమ్మనది మీద ఆధారపడిన మంచినీటి పథకాలు ... వరకు ఉంటున్నాయి. ... మాట్లాడుతూ సాగర్ నీటి సరఫరాలో ... ఆటంకాలు, ... వస్తున్నాయని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

**స్వచ్ఛమైన నీటిని సరఫరా చేయాలి**

ప్రజలకు స్వచ్ఛమైన మంచినీటిని సరఫరా చేయాలని మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్, ఆర్డీఓ ఎం.రాఘవరావు ఆదేశించారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు ఇచ్చిన సూచనలు పరిగణనలోకి తీసుకుని పైప్‌లైన్ నిర్మాణం చేపట్టాలని చెప్పారు. మరో సమావేశంలో రాజకీయనాయకులు, ప్రజల నుంచి సలహాలు తీసుకుందామని చెప్పారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ టీసీఎస్ త్రిలేశ్వరరావు, ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ కె.బాషా, పోలవ్ ఎక్స్‌పర్ట్ పి.గోవ్, వాటర్ అండ్ శానిటేషన్ ఎక్స్‌పర్ట్ రమేష్ నాయుడు, విద్యుత్‌శాఖ ఏడీఈ రఘురాం, ఏఈ కె.రమేష్, మున్సిపల్ డీఈ ప్రవీణ్ కుమార్, ... తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్డీఓ

# రూ. 29 కోట్లతో తాగునీటి పైపులైన్లు

**మార్కాపురం అర్బన్, మార్చి 31, (ఆకేఎన్) :** పట్టణంలో తాగునీటి కష్టాలను తొలగించేందుకు ప్రపంచ బ్యాంకు నిధులతో 29 కోట్ల రూపాయలతో కొత్త పైపులైన్లను ఏర్పాటుచేస్తున్నట్లు ఆర్డీవో, మునిసిపల్ ప్రత్యేక అధికారి యం. రాఘవరావు తెలిపారు. గురువారం మున్సిపల్ కౌన్సిల్ హాలులో జరిగిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతనంగా నిర్మించే పైపులన్ను అన్ని వార్డులకు సమానంగా ఉండేలా చూడాలని కమిషనర్‌ను ఆదేశించారు. ఈ నిర్మాణాలను చేపట్టేందుకు అర్వీ అసోసియేషన్ ఆర్కిటెక్ ఇంజినీరింగ్ అండ్ కన్సల్టెంట్ ప్రైవేట్ లిమిటెడ్‌కు గురువారం అప్పగించారు. ఈ విషయంపై కమీషనర్ త్రిలేశ్వరరావు, సర్వే సంస్థ ప్రతినిధులు డాక్టర్ కెవిఎస్‌ఎస్‌వివి ప్రసాద్, రమేష్‌నాయుడు, భాషా, భాస్కర్‌లతో చర్చించారు. ప్రజల కోరిక మేరకు అందరికీ నీటిని అందించాలని, పనులు నాణ్యంగా ఉండాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యు. ఎస్ డిఇ అక్బరుద్దీన్, విద్యుత్ ఎడిఇ పి రఘురాం, పట్టణ ఏఈ రమేష్, ప్రజారోగ్యశాఖ డిఇ కె శ్రీనివాసులు, మునిసిపల్ డిఇ ప్రవీణ్‌కుమార్, ఎఇ సుభాని తదితరులు పాల్గొన్నారు.



ఆంధ్రప్రభ, 01-04-11